# 15వ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

## కౌన్సిలర్ నక్క సంతోషా రాములు గౌడ్



**ప్రజానావ, గజ్వేల్:** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డును అభివృద్ధిలో మున్సిపాలిటీకే ఆదర్శంగా నిలిపేలా కృషి చేస్తామని 15వ వార్డు కౌన్సిలర్ నక్క సంతోషా రాములు గౌడ్ స్పష్టం చేశారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ 15వ వార్డులో విద్యుత్ స్తంభాల ఏర్పాటు కార్యక్రమం చేపట్టగా, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డులో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ పలు అభివృద్ధి పనులను దశలవారీగా అమలు చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ.. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి మరియు సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి సహకారంతో 15వ వార్డులో అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామని చెప్పారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని వార్డులో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం, మురికి కాలువల నిర్మాణం, డ్రైనేజీ సమస్యల పరిష్కారం వంటి పనులను త్వరలో ప్రారంభించి పూర్తి చేస్తామని పేర్కొన్నారు. అంతేకాకుండా వార్డులో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కోసం ప్రభుత్వ స్థాయిలో చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా అర్హులైన ప్రతి లబ్ధిదారునికి రేషన్ కార్డులు, పింఛన్లు, ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి అందేలా ప్రత్యేకంగా దృష్టి సారిస్తామని అన్నారు. ప్రజలకు అందాల్సిన సంక్షేమ ఫలాలు ప్రతి ఇంటికి చేరేలా అధికారులతో సమన్వయం చేసుకొని కృషి చేస్తామని వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన గత పాలకవర్గంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. రెండు పర్యాయాలు టీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ వార్డులో కనీసం అంతర్గత రోడ్లు, మురికి కాలువలు కూడా లేక ప్రజలు ఇబ్బందులు పడ్డారని విమర్శించారు. గత పాలకవర్గం వార్డు అభివృద్ధిపై శ్రద్ధ చూపకుండా నిధుల విషయంలో కమిషన్లపైనే దృష్టి పెట్టిందని ఆరోపించారు. "మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని చెప్పిన గత పాలకులు, 15వ వార్డును మాత్రం నిర్లక్ష్యం చేశారు. ఇప్పటికీ అనేక ప్రాంతాల్లో రోడ్లు దెబ్బతిని ప్రజలు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు" అని పేర్కొన్నారు. ఇక నుంచి 15వ వార్డును అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రజల సహకారంతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తల సమిష్టి కృషితో అన్ని సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. "వార్డు ప్రజల నమ్మకాన్ని వృథా చేయను. మున్సిపాలిటీలోనే 15వ వార్డును అభివృద్ధిలో ముందంజలో నిలుపుతాను" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జోగిని లక్ష్మణ్, సంగీతం అశోక్ గౌడ్, మహంకాళి చంద్రయ్య, కృపానందం, శ్రావణ్, బడే సత్యనారాయణలతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు మరియు వార్డు సభ్యులు పాల్గొన్నారు.



# ధాన్యం సేకరించకపోతే ధర్నా

## రాంనూర్‌లో రైతుల ఆగ్రహ సమావేశం

**ప్రజానావ, ఎండపల్లి:** వెల్గటూర్ మండలం రాంనూర్ గ్రామంలోని వరి కొనుగోలు కేంద్రంలో రైతులు సోమవారం సమావేశమై ధాన్యం కొనుగోళ్లలో కొనసాగుతున్న జాప్యంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గత నెల రోజులుగా సాగిన వరి కోతలు ప్రస్తుతం పూర్తయ్యాయని, రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తరలించి కుప్పలు తెప్పలుగా పోసి కొనుగోళ్ల కోసం ఎదురుచూస్తున్నప్పటికీ ఇప్పటివరకు రెండు లారీల ధాన్యం కూడా కొనుగోలు చేయకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రం వద్ద రోజుల తరబడి పడిగాపులు కాస్తున్న రైతులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. వర్షాలు పడితే ధాన్యం దెబ్బతినే ప్రమాదం ఉన్నా కొనుగోలు ప్రక్రియలో వేగం లేకపోవడం రైతులను మరింత ఆందోళనకు గురిచేస్తోందన్నారు. రైతుల సమస్యలను పక్కనపెట్టి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. తక్షణమే ధాన్యం సేకరణ ప్రారంభించి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. రేపటిలోగా ప్రభుత్వ యంత్రాంగం స్పందించి కొనుగోళ్లు ప్రారంభించని పక్షంలో మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా చేపట్టి నిరసన తెలియజేస్తామని రైతులు హెచ్చరించారు. రైతాంగ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకోవాలని సమావేశంలో స్పష్టం చేశారు.

# వడ్ల కొనుగోలులో జాప్యం



- గన్ని బ్యాగుల కొరతను తీర్చాలి
- మరికల్ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత

**ప్రజానావ, నారాయణపేట:** నారాయణ పేట జిల్లా మరికల్ మండల పరిధిలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభించినప్పటికీ ఇంకా మండలంలో చాలా గ్రామాల్లో గన్ని బ్యాగులు మరియు లారీల కొరత ఉన్నందున రైతులు తీవ్ర నిరాశతో ఉన్నారు. అదేవిధంగా పెద్ద సంఖ్యలో రైతులు ఆందోళన చెందుతున్నారు. రోజుల తరబడి దాన్యం కుప్పల వద్ద కాపు కాసి అలసి రైతులు కుప్పకూలుతున్న అధికారులు పట్టించుకోవడం లేదు ఇదేవిధంగా కొనసాగితే కొద్ది రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ తరఫున రైతులు ఆందోళన చేయవలసి వస్తుందని ముందస్తు తెలియజేస్తున్నాము. అనంతరం తహసీల్దార్ అందుబాటులో లేకపోవడంతో డీ టీ తహసీల్దార్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు లంబాడి తిరుపతయ్య, ప్రధాన కార్యదర్శి కృష్ణ రెడ్డి, వార్డు సభ్యులు లక్కాకుల శివ కుమార్,సీమ నర్సింహా, మాజీ వైస్ ఎంపీపీ రవికుమార్ యాదవ్, వెంకటేష్ గౌడ్, విష్ణు కాంత్ రెడ్డి, నర్సిములు, గౌడ్, ప్రవీణ్ కుమార్, రాఘవేంద్ర, హన్మంతు, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



# సొసైటీ పాలక వర్గాల పొడిగింపు

**ప్రజానావ, జమ్మికుంట :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పాత పాలక కమిటీల పదవి కాలాన్ని పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. 2025 ఫిబ్రవరి 14వరకు ఉన్న మేనేజింగ్ కమిటీలను ప్రస్తుతం౼ా×జ (పాత పాలక వర్గం) కమిటీలుగా కొనసాగించనుంది. ప్రభుత్వం సహకార ఎన్నికలపై తుది నిర్ణయం తీసుకునే వరకు పాత కమిటీలు కొనసాగించాలని హైకోర్టు తీర్పు వెల్లడించిన నేపథ్యంలో ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు జమ్మికుంట సొసైటీ చైర్మన్ గా పొనగంటి సంపత్ మంగళవారం బాధ్యతలు తీసుకున్నట్లు తెలిపారు.

# మైనర్ అంగీకరించినా లైంగిక వేధింపే


**ప్రజానావ, ముంబై:** బాలిక అంగీకారంతో లైంగిక సంబంధం పెట్టుకున్నా అది చట్టపరంగా లైంగిక వేధింపేనని బొంబాయి హైకోర్టు కీలకంగా పేర్కొంది. పోక్సో కేసులో నిందితుడి బెయిల్ దరఖాస్తును కోర్టు తిరస్కరించింది. బాధితురాలి వయస్సు కేవలం 13 ఏళ్లు మాత్రమే కావడంతో, ఆమె సమ్మతి చట్టబద్ధం కాదని స్పష్టం చేసింది.

# భర్త హత్యకు భార్య సుఫారి

**ప్రజానావ, ముంబై:** చంద్రాపూర్ జిల్లా ఘోడ్‌పేత్ ప్రాంతంలో ఉపాధ్యాయుడు రవీంద్ర కుల్మేథే (46) హత్య కేసును భద్రావతి పోలీసులు ఛేదించారు. కుటుంబ కలహాలు, ఉద్యోగం--పెన్షన్ ఆశతో భార్య దీపమాల కుల్మేథే లక్ష రూపాయలు ఇచ్చి భర్తను హత్య చేయించినట్లు బయటపడింది. ఈ కేసులో భార్యతో పాటు వర్షా పర్చాకే, సోను అలియాస్ ప్రవీణ్ కలోకర్, నజీర్‌లను పోలీసులు అరెస్టు చేశారు. మే 1న నిందితులు రవీంద్రను కారులో తీసుకెళ్లి గొంతు నులిమి హత్య చేసి మృతదేహాన్ని పడేశారు. మొబైల్ లొకేషన్ ఆధారంగా కేసును ఛేదించిన పోలీసులు నిందితుల నుంచి కారు, మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. కేసుపై మరింత దర్యాప్తు కొనసాగుతోంది.

# బీడీ కార్మికులకు పెన్షన్ మంజూరు చేయాలి

## ధన్వాడ ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా




**ప్రజానావ, నారాయణపేట:** తెలంగాణ బీడీ కార్మిక సంఘం పేట జిల్లా లోని బీడీ కార్మికులకు పెన్షన్ మంజూరు చేయాలని తెలంగాణ బీడీ కార్మిక సంఘం ఫెడరేషన్ సారాధ్యంలో నారాయణపేట జిల్లా ధన్వాడ మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ముందు కార్మికుల చేత ధర్నా కార్యక్రమం చేయడం జరిగింది. ఇట్టి కార్మికులకు పెన్షన్ లేక రెండు సంవత్సరాలు గడుస్తున్న అధికారులు పాలకులు మాటలకే పరిమితం అయ్యారని బీడీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి వెంకటేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీడీ కార్మికులు బీడీ పరిశ్రమ ఆధారపడి జీవిస్తున్నారని ఆయన అన్నారు. ఈ బీడీ కార్మికులకు జీవన వృత్తి లేక వేలు గడుస్తున్నా ఇప్పటిదాకా ఎక్కడ వేసిన గొంగడి అక్కడనే ఉందని ఆయన అన్నారు. దాదాపు ఈ జిల్లాలో రూ,2000 మంది బీడీ కార్మికుల మీద ఆధారపడి జీవితం కొనసాగిస్తున్నారు. కనీసం పిడి కార్మికులకు పిఎఫ్ కార్డు లేక దినవసతిలో కొట్టుమిట్టాడుతున్న అధికారులు ఫ్యాక్టరీ యజమానులు పట్టించుకోవడంలేదని ఆయన అన్నారు. ఎంతోమంది క్యాన్సర్ వ్యాధి వల్ల స్త్రీలకు రావడం హాస్పిటల్ ఏర్పాటు చేయాలని ఎన్నిసార్లు అధికారులకు మొరచేసిన పట్టించుకోలేని లేవని అని అన్నారు ఎన్నికల ముందు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో వాగ్దానాలు చేస్తూ అధికారులకు వచ్చాక కార్మికులను పట్టించుకోని దాఖలు ఉన్నామని అని అన్నారు. కార్మికుల పిల్లలకు స్కాలర్షిప్లు లేక ఫీజులు కట్టలేక గవర్నమెంట్ పాఠశాలలకు వెళ్లే పరిస్థితి దాపరిల్లిందని ఆయన అన్నారు. తక్షణమే పెన్షన్ సౌకర్యం పక్క ఇల్లు కాడులేని బీడీ కార్మికులకు పిఎఫ్ కార్డులు అందజేయాలని ఈ ధర్నా ఉద్దేశించి ఆయన మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమానికి విడి కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నాని విజయవంతం చేయడం జరిగిందని ఆయన అన్నారు ఇట్టి సమస్యను ఎంపీటీవో ఎంపీడీవోను నిలదీయగా తక్షణమే ప్రతి బీడీ కార్మికుల సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానే సూపర్డెంట్ శోభారాణి ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాల్లో బీడీ కార్మికులు రాజేశ్వరమ్మ, మణెమ్మ, రాధిక, మమత, మీనా, రామా దేవి, అంజమ్మ సుధా, పద్మమ్మ, రవి, తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ రద్దుపై కాంగ్రెస్ కుట్ర

## బీఆర్ఎస్‌వీ రాష్ట్ర నేత కంచర్ల రవి గౌడ్ ఆగ్రహం

**ప్రజానావ, సిరిసిల్ల :** ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని రద్దు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పన్నుతోందని బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ ఆరోపించారు. మంగళవారం సిరిసిల్ల తెలంగాణా భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మాట్లాడారు. సుమారు 14 లక్షల మంది పేద విద్యార్థుల భవిష్యత్తును చీకటిలోకి నెట్టే దారుణ నిర్ణయమని మండిపడ్డారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర విద్యా వ్యవస్థ పూర్తిగా దెబ్బతింటోందని, ముఖ్యంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని విమర్శించారు. జీవో నంబర్ 7 పేరుతో ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని క్రమంగా రద్దు చేసే ప్రయత్నం జరుగుతోందని, ఇది విద్యార్థులపై నేరుగా దాడి చేసినట్లేనని అన్నారు. ప్రజలకు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు వాటిని విస్మరించి విద్యార్థులపై భారాన్ని మోపుతోందని తీవ్రంగా విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో విద్య రంగం గందరగోళానికి గురైందని, ఈ ప్రభుత్వం విద్యార్థుల పాలిట శాపంగా మారిందని ఘాటుగా వ్యాఖ్యానించారు. స్వర్గీయ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ విజయవంతంగా కొనసాగించారని గుర్తుచేశారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం దానిని ఉద్దేశపూర్వకంగా దెబ్బతీసే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. జీవో నంబర్ 7ను వెంటనే వెనక్కి తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా భారీ ఆందోళనలు చేపడతామని హెచ్చరిస్తూ, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకత్వంలో విద్యార్థుల హక్కుల కోసం చివరిదాకా పోరాడతామని స్పష్టం చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడితే కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌వీ నాయకులు ఆరెల్లి వినయ్ కుమార్, సదుల శేఖర్, బల్యాల ప్రవీణ్, ప్రశాంత్, శశి, భాను రాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహాలింగాపురంలో 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు'

## మొక్కజొన్న, వరి పరిశోధన కేంద్రం రాజేంద్రనగర్ శాస్త్రవేత్తలు డాక్టర్. డి. బద్రు, డాక్టర్ కిరణ్ బాబు





**ప్రజానావ, శంకర్‌పల్లి:** శంకర్‌పల్లి మండలం మహాలింగాపురం గ్రామంలోని రైతు వేదికలో మంగళవారం 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు, అన్నదాతలకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ మొక్కజొన్న పరిశోధన శాస్త్రవేత్త డాక్టర్ భద్రు, వరి పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ కిరణ్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్కువ యూరియా వాడి సాగు ఖర్చు తగ్గించాలని కోరారు. నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడాలని సూచించారు. అవసరం వరకే రసాయన ఎరువులు, పురుగుల మందులు వాడాలన్నారు. ప్రకృతిని కాపాడాలని కోరారు. పంట మార్పిడి పాటించి అధిక ఆదాయాన్ని పొందాలన్నారు. సాగునీటిని పొదుపుగా వాడి భావితరాలకు అందించాలన్నారు. మార్కెట్లో గిరాకిని పట్టి పంటలను పండించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శంకర్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేకూర్త గోవిందమ్మ గోపాల్ రెడ్డి, గ్రామ సర్పంచ్ మాచన్న గారి రాఘవేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ అంతారం శ్రీనివాస్, వ్యవసాయ శాఖ ఏఈఓ, రైతులు పాల్గొన్నారు.

